రంజిత్ రెడ్డి గెలుపునకు కృషి



నియామక పత్రం అందుకుంటున్న మహేశ్

రాజేంద్రనగర్: అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలను కలుపుకొని రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని రాజేంద్రనగర్ డివిజన్ ఎన్నికల కో–ఆర్డినేటర్ పలుగు చెరువు మహేశ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ ఎన్నికల కో–ఆర్డినేటర్‌గా నియమితులైన ఆయనకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ, సోషల్ వెల్ఫేర్ సంస్థ చైర్మన్ ఫహీమ్ ఖురేషి, జిల్లా అధ్యక్షుడు, ఫైనాన్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రాష్ట్ర పాడి అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి నరేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అనుముల జాన్‌పాల్, పి.మహేందర్, మేకం సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకుంటలో మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి: ఎర్రకుంటలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుబన్‌కాలనీలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు గురువారం చెత్తను శుభ్రం చేస్తుండగా ఎర్రకుంటలో మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించారు. సదరు వ్యక్తి పక్కనే ఉన్న వైన్ షాపులో మద్యం తాగి మూత్ర విసర్జనకు వచ్చి ఎర్రకుంటలో ప్రమాదవశాత్తు పడి ఉంటాడని పోలీసులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీతోనే దేశ ప్రగతి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు

మణికొండ: దశాబ్దకాలంలో దేశ రూపురేఖలు, స్థితి, గతులను మార్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. 60 ఏళ్లలో దేశంలో జరగని అనేక అభివృద్ధి పనులు బీజేపీ హయాంలో దశాబ్దకాలంలోనే జరిగాయన్నారు. చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపాలిటీ ఇన్‌చార్జి వై. శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు కె. నరేందర్‌రెడ్డి, నాయకులు మహాలింగంగౌడ్, సి.బీరప్ప, జె.సిద్ధప్ప, సత్యానారాయణ పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి కృషి



ప్రచారం చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి

రాజేంద్రనగర్: చేవెళ్ల ప్రాంతంలో వెనుకబడిన ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తామని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బుధవారం పర్యటించిన ఆమె షాహీన్‌నగర్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని వర్గాల ప్రజలు, అన్ని మతాలను సమానంగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ముద్ర లోన్స్ వంటి పథకాల్లో అధిక సంఖ్య లబ్ధిదారులు ముస్లింలే ఉన్నారని గుర్తు చేశారు. కొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీని మతతత్వ పార్టీగా ముద్రవేసి కొన్ని వర్గాలకు దూరం చేసే కుట్రలు చేస్తున్నాయని.. అలాంటి వాటిని మైనార్టీ సోదరులు నమ్మవద్దని ఆమె కోరారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని వెనుకబడిన ముస్లిం మైనార్టీల సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా గెలుపొందిన ప్రారంభంలోనే పరిష్కరిస్తారని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెట్టు నీడన కూల్.. కూల్



ప్రశాంత్‌నగర్‌లో చెట్టు నీడన సేదతీరుతున్న గేదెలు

బండ్లగూడ: భానుడి భగభగలతో ప్రజలే కాకుండా మూగజీవాలు సైతం అల్లాడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండలు దండికొడుతుండడంతో జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. గురువారం ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోవడంతో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో మూగజీవాలు ఇలా చెట్టు నీడన సేద తీరుతూ కనిపించాయి.

కాసానిని గెలిపించుకుందాం

- బీఆర్‌ఎస్ నాయకులు
- పలుచోట్ల ముమ్మర ప్రచారం



ప్రచారం చేస్తున్న అత్తాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరాంరెడ్డి, నాయకులు

రాజేంద్రనగర్: చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు వనం శ్రీరాంరెడ్డి కోరారు. అత్తాపూర్, ఓల్డ్ విలేజ్, భరత్‌నగర్, ఎస్సీ బస్తీల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, జె. చిత్తారి, లక్ష్మణ్, యాదగిరి, రాము యాదవ్, నరేందర్ రెడ్డి, జైహింద్ రెడ్డి, శంకర్, భరత్ సారంగి, నర్సింగ్ రావు, కాంతమ్మ, కల్పన, రాధా పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లి గ్రామంలో ..

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో ఉప్పర్‌పల్లి గ్రామంలో ప్రచారం అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రీతమ్ రాజ్, పీర్లపల్లి యాదమ్మ యాదవ్, నవీన్ కుమార్, సాయి పూజాల, బండ్ల నరేందర్, సుబ్బారావు, జీవన్ దాస్, కిరోసిన్ రాజు, ప్రభాకర్ రెడ్డి, బీటీ శ్రీనివాస్, జయప్రకాశ్, సయ్యద్ జామిల్, పట్టం నరేశ్, కావలిగిరి, కట్టెల మండి గౌతమ్, దేవదాస్, సుల్తానా, మంజుల, సుజాత, ఉమా సుమలత, సత్య, శ్రీనివాస్, దేవదాస్, యశోద, కోరని శ్రావణ్ మలాకి, కమల్, సందీప్ రెడ్డి, నరసింహా రెడ్డి, సాయి కిరణ్, అండాలు రజియా, వసంత, ఆశ్వక్, ఉమర్ ఖాన్, నరేశ్ ధోని, రాజు గౌడ్, నరేశ్, చందు, రామ్ ప్రకాశ్ గౌడ్, అకిరా నందన్ శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, తపోజిల్, బి.రాజేశ్ కుమార్, రాంబాబు, మహేందర్, సాయి కిరణ్, బంటి, ప్రమోద్, రాఘవేంద్ర, సతీశ్, కృష్ణ, అల్లి శేఖర్, రవి, బాలు, దినేశ్, శ్రీకాంత్, శివ గౌడ్, రాజేశ్, చంద్రకళ, జనార్దన్, ఇద్రిస్, రజియా సుల్తానా, ఆదిత్య, యాదగిరి, ప్రసాద్, రమేశ్, చందు, శివ, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో..

బండ్లగూడ: బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అంతారం నరేశ్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ నాయకుడికి అవకాశం వచ్చిందని మనమంతా ఏకమై చేవెళ్ల గడ్డపై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని బీసీల ఐక్యత చాటుదామన్నారు. కార్యక్రమంలో పాపయ్యయాదవ్, నర్సింహగౌడ్, మల్లేశ్‌యాదవ్, జగదీశ్వర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పోరెడ్డి ధర్మారెడ్డి



బండ్లగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు

కార్మికులకు ప్లాస్టిక్ కవర్ల అందజేత



కార్మికులకు ప్లాస్టిక్ కవర్లు అందజేస్తున్న ఉప కమిషనర్ రవి కుమార్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ రవి కుమార్ పారిశుద్ధ్య కార్మికుల సౌకర్యార్థం గురువారం ప్లాస్టిక్ కవర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్ల బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారులపై ప్రతిరోజు చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సేకరించిన చెత్తను వేరే సిబ్బంది ఆటోలు, లారీల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారన్నారు. ఇప్పుడు స్థానికులు వేసే చెత్తను పోగు చేసి ప్లాస్టిక్ కవర్‌లో వేసి తమకు వద్దకు వచ్చే ఆటో లేదా చెత్త వాహనదారుడికి అందిస్తారన్నారు. దీని ద్వారా ఓపెన్ పాయింట్ల సమస్య కూడా తీరుతుందని పేర్కొన్నారు.

అకాడెమియా-పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడమే లక్ష్యం

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు

రాయదుర్గం: అకాడెమియా– పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వర రావు పేర్కొన్నారు. గురువారం ఎస్కీ– జి నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(జీఎన్ఐటీఎస్) మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పరిశోధనలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, పరిశ్రమ ఆధారిత నైపుణ్యం పెంపుదల కోర్సులకు ఇది వేదికగా నిలుస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యలో విప్లవాత్మక మార్పులపై విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో జీఎన్ఐటీఎస్ వైస్ చైర్‌పర్సన్ శ్రీవిద్యారెడ్డి, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సీతా, ఇంప్రూవ్ 10 ఎక్సా ల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు రేణుకా చల్లా, విశ్వంత్ పాల్గొన్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

రాయదుర్గం: పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్లలో బీజేపీ గెలుపు ఖాయమని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడలోని ఆంజయనేయస్వామి ఆలయం వద్ద బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు తథ్యమన్నారు. చేవెళ్ల నుంచి గెలిచిన రంజిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కనీసం ఒక్క రోజు కూడా ఈ ప్రాంతంలో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకోలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వసంతకుమార్, మీన్‌లాల్‌సింగ్, స్వామి గౌడ్, రవీందర్‌రెడ్డి, హన్మంతునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, వరలక్ష్మీ, ధన్‌రాజ్‌సింగ్, జితేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుత చిక్కేనా..?

- ఎయిర్‌పోర్టు పరిసరాల్లో సంచారం
- ప్రత్యేక బృందాలతో పట్టుకునేందుకు ఏర్పాట్లు

శంషాబాద్ రూరల్: ఎయిర్‌పోర్టు పరిసరాల్లో సంచరిస్తున్న చిరుతను బంధించేందుకు ఫారెస్టు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఐదు రోజుల కిందట శంషాబాద్ ఎయిర్‌పోర్టు రన్‌వే సమీపంలో చిరుత సంచరించినట్లు గుర్తించారు. దీంతో చిరుత కోసం అక్కడ ప్రత్యేకంగా బోన్‌లు, కెమెరాలు అమర్చారు. ఐదు బోన్లను పెట్టి అందులో మేకలను ఎరగా పెట్టారు. బోను వరకు వచ్చిన చిరుత చిక్కకుండా పోతోంది. ఈ దృశ్యాలు తాజాగా కెమెరాల్లో నిక్షిప్తం అయ్యాయి. దీంతో ఫారెస్టు అధికారులు చిరుతను పట్టుకునేందుకు ప్రత్యేక కార్యాచరణకు దిగారు. ప్రత్యేక నిఘా పెట్టి పట్టుకునేందుకు గురువారం రాత్రి రంగంలోకి దిగారు. చిరుతకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి బంధించేందుకు ఏర్పాట్లు చేశారు.

స్థానికుల్లో ఆందోళన..

ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో చిరుత సంచారంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. విమానాశ్రయం దక్షిణ వైపు పొలాలు, పొదలతో కూడిన పెద్ద గుట్ట ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో రైతుల సంచారం ఉంటుంది. అయితే చిరుత సంచారంతో అన్నదాతలు భయాందోళనకు గురవుతున్నారు.

ఘనంగా పెగా యూనివర్సిటీ ప్రోగ్రామ్ కాంక్లేవ్-2024

రాయదుర్గం: రాబోయే తరాలకు సాధికారత కల్పించడమే లక్ష్యమని పెగా సిస్టమ్స్ ఇండియా ఫ్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య పేర్కొన్నారు. పెగా యూనివర్శిటీ ప్రోగ్రామ్ కాంక్లేవ్–2024 కార్యక్రమాన్ని గచ్చిబౌలిలోని టాలెంట్‌స్ప్రింట్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు.పెగా సిస్టమ్స్, టాలెంట్ స్ప్రింట్‌తో కలిసి ఆధునిక బూట్ క్యాంప్‌లు, అత్యాధునిక అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పెగా యూనివర్శిటీ ప్రోగ్రామ్ 2023–24 కోహోర్ట్ నుంచి 20 మంది అత్యుత్తమ విద్యార్థులు, జెన్ఏఐ బ్లూప్రింట్ పోటీ విజేతలను సత్కరించారు. అనంతరం టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈఓ, ఎండీ డాక్టర్ శంతనూ పాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చే సాంకేతిక సవాళ్లను ఎదుర్కొగలిగే నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడంపై దృష్టి పెట్టామన్నారు. ఇరు సంస్థలకు చెందిన 250 మంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



కంట్రోల్ ప్యానెల్ యూనిట్‌ను పరిశీలిస్తున్న శేరిలింగంపల్లి ఏఆర్‌ఓ స్నేహ

ఏఆర్‌ఓ స్నేహ శబరిష్

గచ్చిబౌలి: ఎన్నికల విధులను ప్రతి ఉద్యోగి సమర్థవంతంగా నిర్వహించాలని ఐఆర్‌ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ సూచించారు. గురువారం రిషీ కాలేజీలో నిర్వహించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ సజావుగా సాగే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో వసతులతో పాటు ఈవీఎంలు, కంట్రోల్ ప్యానల్ యూనిట్‌లపై అవగాహన కల్పించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, మొత్తం 2096 మంది పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏఆర్‌ఓ, జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు శుక్రవారం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రజనీకాంత్‌రెడ్డి, వంశీకృష్ణ, ఏఎంసీ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ చట్టాలపై అవగాహన



కాలనీల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రాయదుర్గం: చట్టాలు, న్యాయం వంటి అంశాలపై చట్టపరమైన అవగాహన ప్రచారానికి మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం గురువారం శ్రీకారం చుట్టింది. 'మనూ'లోని లా స్కూల్ ఆధ్వర్యంలో భారతీయ న్యాయ సంహిత–2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత–2023, భారతీయ సాక్ష్యా అధినియం–2023 అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై విద్యార్థులు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గచ్చిబౌలిలోని 'మనూ' యూనివర్శిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ప్రచారంలో యూనివర్శిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్, ఇతర సీనియర్ ఫ్యాకల్టీలు, అధికారులు పాల్గొన్నారు. 'మనూ' లా స్కూల్ డీన్, డాక్టర్ తబ్రేజ్ అహ్మద్, ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాంశుచంద్ర కూడా ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద బ్యానర్‌తో విద్యార్థులు యూనివర్శిటీ పరిసరాల్లోని టెలికాం నగర్ ఏరియా, గచ్చిబౌలి వంటి ప్రాంతాలలో అవగాహన కల్పించారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన



నార్సింగిలో ప్రచారం నిర్వహించిన అధ్యక్షుడు అశోక్‌యాదవ్ నాయకులు



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అత్తాపూర్ : కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన, సుపరిపాలన సాధ్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ నెంబర్ – 2 ఓల్డ్ విలేజ్ , పలు బస్తీల్లో గురువారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటువేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రవీందర్, సుధాకర్ రెడ్డి, మహేందర్, హరి, నాగరాజు, రమేశ్, సురేశ్ రెడ్డి ,శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవి, పీఎంరెడ్డి, సంతోష్‌గుప్తా, మధు, భాస్కర్, సతీశ్‌గుప్తా పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

మణికొండ: చేవెళ్లలో ప్రతి సమస్యపై అవగాహన ఉన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. అశోక్‌యాదవ్ కోరారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రం ఆరో వార్డులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, ఎంపీ సైతం అదే పార్టీకి చెందిన నాయకుడు ఉంటే మన ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు వినోద్‌కుమార్, రాము, కిరణ్, వేణుగౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నార్సింగిలో బహిరంగ సభ..

నార్సింగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం మధ్యాహ్నం గండిపేట చౌరస్తా నుంచి నార్సింగి వరకు భారీ బైక్‌ర్యాలీ, సాయంత్రం నార్సింగిలో భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నామని అధ్యక్షుడు అశోక్‌యాదవ్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

అత్తాపూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు. సీఆర్‌పీఎఫ్, టీఎస్‌పీఎస్ ఫోర్స్ రాజేంద్రనగర్ డివిజన్ పోలీసులు గురువారం సంయుక్తంగా అత్తాపూర్ డివిజన్ పరిధిలో తదితర ప్రాంతాల్లో బ్యానర్లు పట్టుకుని ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు ప్రజలకు రక్షణ కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ సీఐలు మధు, వెంకట్ రాంరెడ్డి, వెంకన్న, నాగరాజు, శ్రీనివాస్, ఎస్ఐ కిష్టయ్య, నయీం హుస్సేన్, రాములు, అత్తాపూర్ ఎస్ఐ మహమ్మద్ హర్షద్ అలీ పాల్గొన్నారు.



జీఎన్ఐటీఎస్, ఈఎస్‌సీఐ మధ్య అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను చూపిస్తున్న దృశ్యం

గోల్కొండ: వినూత్నమైన, వైవిధ్యమైన విషయాలపై అవగాహన కల్పించే సంకల్పంతో తాము షేక్‌పేట్ జి.నారాయణమ్మ మహిళా కళాశాల వారితో ఒప్పందం చేసుకున్నామని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సంచాలకులు డాక్టర్ రామేశ్వర్‌రావు అన్నారు. గురువారం షేక్‌పేట్‌లోని జీఎస్ఐటీఎస్ కళాశాలలో నలుగురు దివ్యాంగులతో ఒక స్టార్టప్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ స్టార్టప్ కార్యక్రమం ప్రారంభిస్తూ ఆయన దీనిపై మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహం నింపుతాయని సరికొత్త విషయాలపై రిసర్చ్ చేయడానికి ప్రొత్సాహం లభిస్తుందన్నారు. రెండు రోజుల పాటు ఈ డీ–హబ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. దివ్యాంగులైన హైమావతి, ఉలిగమ్మ, సతీష్, మాధవీ తదితరులకు స్టార్టప్ ప్రోగ్రామ్ ఉద్దేశం వివరించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీయడం జరుగుతుందన్నారు. జీఎన్ఐటీఎస్ చైర్మన్ జి.శ్రీవిద్యరెడ్డి మాట్లాడుతూ.. ఈఎస్‌సీఐ వారు తమ కళాశాలతో అవగాహన ఒప్పందం చేసుకోవడం తమకు ఎంతో ప్రయోజనం కలిగించే విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్‌సీఐఎఫ్‌డీపీ హెడ్ ఐ.కిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి, ఆర్‌అండ్‌డీ విభాగం డీన్ డాక్టర్ ఎన్.సీత, ఎస్.కల్యాణి, డాక్టర్ శాశ్వక్ పాటక్, ఎస్.ఆరాధన పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కాంగ్రెస్‌దే విజయం



చార్మినార్: ఈసారి జరిగే ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని చార్మినార్ శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్‌తో పాటు మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించనున్నారన్నారు. హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మహ్మద్ వలీ ఉల్లా సమీర్‌తో కలిసి వారు పాతబస్తీలోని ఘాన్సీబజార్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆరు గ్యారంటీల అమలు కరపత్రాలను ఓటర్లకు అందజేసి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమన్నారు. అన్ని వర్గాల ఓటర్లు తనకే ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అభ్యర్థి మహ్మద్ వలి ఉల్లా సమీర్ ధీమా వ్యక్తం చేశారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230